విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 03 నవంబర్ 2025

# దొరికితే దొంగలు దొరక్కపోతే దొరలా? ఇంతే కదా ?

అనంతపురం, నవంబర్ 2 (అనంత ప్రభ)

అనంతపురం రాయదుర్గం నియోజకవర్గం లో అత్యంత ప్రసిద్ధిగాంచిన పవిత్రమైన మురడి ఆంజనేయస్వామి ఆలయంలో ఇంతకుముందు అర్చకులుగా పనిచేసినటువంటి పరకాల అనంతశయన అనే వ్యక్తి సమాజం తలదించుకునే విధంగా నీచంగా అసభ్యంగా అశ్లీలంగా ప్రవర్తించినటువంటి వీడియోలు ఫోటోలు వార్తా కథనాలు దానికి తోడు సమాజం నుండి తీవ్రమైన వ్యతిరేకత రావడంతో అర్చకత్వము నుండి తొలగించడం జరిగింది. స్వయానా అతని భార్యనే మీడియా ముఖంగా అతని రాసలీలలు బహిర్గతం చేసి దానికి తోడు ఆమెను కడ తేర్చేందుకు కూడా కుట్రపన్నాడనే ఫిర్యాదుతో కేసు నమోదు కావడం జరిగింది. ఆ తరువాత భార్యాభర్తల మధ్య సయోధ్య కుదిరి భార్యాభర్తలు రాజీ అయినంత మాత్రాన అతను చేసిన నీచ నికృష్టమైన కార్యాలన్నీ మాఫీ అయిపోతాయా? భార్య రాజీ అయినందున లోక్ అదాలత్ లో కేసును మూసివేశారు కానీ అతను నిర్దోషి అని కోర్టు చెప్పలేదు కదా, ఈ మాత్రం విషయం ఎమ్మెల్యేగా ఉంటూ ఇంతకుముందు మంత్రిగానూ, పార్లమెంటు సభ్యుని గానూ పనిచేసిన కాల్వ శ్రీనివాసులు గారికి తెలియకుండా ఉంటుందా?

సదరు మాజీ పూజారి యొక్క అత్యంత జుగుప్సాకరమైన రాసలీలల ఫోటోలు వీడియోలు మరియు వార్తా కథనాలు కుప్పలు తెప్పలుగా ఉన్నప్పటికీ కాలవ శ్రీనివాసులు గారి విచారణలో సదరు పూజారి సత్య హరిశ్చంద్రుడు అని ఎలా తేలిందో మరి. ఇంత ఘోర తప్పిదం జరిగితే అంత సులభంగా తేలికగా, లెటర్ ఇవ్వకుండా ఉండాల్సింది కానీ ఇచ్చేశాను, అందులో ఆర్థిక లావాదేవీలు ఏమీ లేవు అంటూ మాయ మాటలు చెప్పి సమాజాన్ని, లక్షలాది మంది భక్తులనూ మభ్యపెడితే సరిపోతుందా?

ఇక్కడ అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే కాలవ శ్రీనివాసులు ఇచ్చిన లెటర్ బహిర్గతం అయింది కాబట్టి అతను తిరిగి పూజారిగా నియమించడానికి అవకాశం లేకుండా పోయింది,ఒకవేళ కాలవ శ్రీనివాసులు ఇచ్చినటువంటి ఉత్తరం బండారం



బయటపడకుండా ఉంటే ఆ నీచుడు అదే పవిత్రమైన దేవాలయంలో అర్చకునిగా నియమింపబడి ఉండేవాడే కదా.

లెటరు బయటకు వచ్చింది కాబట్టి తాను లెటర్ ఇవ్వడం తప్పే అంటూ సమాజానికి సమాధానం చెబుతున్నానంటూ నాలుగు మాటలు మాట్లాడి మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాడు కానీ ఒకవేళ లెటర్ బయటకు రాకుండా ఉంటే ఇతని ఘనకార్యం బయటకు వచ్చేది కాదు కదా, అలాగే ఆలయ గౌరవ మర్యాదలను పవిత్రతను మంటగలిపి లక్షలాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసి పూజారిని దేవస్థానంలో అర్చకునిగా కూర్చోబెట్టేవాడే కదా. దొరికితే దొంగలు దొరక్కపోతే దొరలా? ఇంతే కదా ?

ప్రతి విషయంలోనూ ఎదురుదాడికి దిగడం లేదా తప్పును ఇంకొకరిపై నెట్టే అలవాటు ఉన్న కాలువ శ్రీనివాసులు గారికి ఇప్పుడు ఎదురు దాడి చేయడానికి అవకాశం లేకపోవడంతో మభ్యపెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారు.

పార్టీ కార్యకర్తలు నాయకులు అడిగినందుకు లెటర్ ఇచ్చాను అని చెప్పుకోవడం మరి సిగ్గుచేటుగా లేదా ? లక్షలాదిమంది భక్తి విశ్వాసాలతో ముడిపడి ఉన్న ఈ విషయాలన్నీ లెటర్ ఇమ్మని అడిగిన అతని పార్టీ కార్యకర్తలకు నాయకులకు తెలియదా లేక అక్కడ ఏమైనా మతలబు ఉందో లేదో కనీసం కనుక్కున్నారా? ఎందుకంటే అంతటి నీచమైన వ్యక్తిని అంతటి పవిత్రమైన స్థానంలో కూర్చోబెట్టడానికి ఏ స్వార్థం లేకుండా సహాయ సహకారాలు అందించడం ఇప్పటి పరిస్థితులలో సాధ్యమయ్యే పని కాదు కదా? ఏది ఏమైనా ఎవరో ఒకరిద్దరు తన పార్టీ కార్యకర్తల స్వార్థ ప్రయోజనాల కోసం లక్షలాది మంది నియోజకవర్గ ప్రజల మనోభావాలను పణంగా పెట్టడం అంటే నమ్మి ఓటు వేసి గెలిపించిన లక్షలాదిమందికి నమ్మకద్రోహం చేయడమే కదా?

తాను అత్యంత రహస్యంగా ఇచ్చిన ఈ లెటర్ ఇలా బహిర్గతమయ్యే ముందే కాలవ శ్రీనివాసులు గారు తనకు తానే లెటర్ ను వెనక్కి తీసుకొని దానిని ప్రజలకు చూపించి ఇలా లెటర్ ఇచ్చాను, ఇవ్వడం తప్పయింది, అందుకే లెటర్ ని వెనక్కి తీసుకుంటున్నాను అని చెప్పి ఉంటే ప్రజలు ఎవరైనా నమ్మేవాళ్ళు కానీ ఇప్పుడు మొత్తం బండారం బయటపడిన తర్వాత ఏమి చేయాలో అర్థం కాక గత్యంతరం లేక లెటర్ ఇవ్వడం తప్పే అని డ్రామాలు ఆడితే ప్రజలు అతన్ని అతని నిజాయితీని ఇప్పుడు నమ్మే స్థితిలో లేరు ఇప్పుడు మాత్రం కాదు ఇంకెప్పటికీ కూడా ఇలాంటి డ్రామాలను నమ్మే పరిస్థితి ఉండదు. అంతేకాక రాయదుర్గం వెంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహాలను తొలగించి అపవిత్రానికి పాల్పడిన వారిని మరి మీరు చైర్మన్గా ఎన్నిక చేయడంలో మీ పవిత్రత ఏంటో మీ నిజాయితీ ఏంటో అక్కడే అక్కడే ప్రజలకి అర్థమైంది ఇప్పటికైనా ఆలోచన చేసి దీనిపై కూడా స్పందించాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు జిల్లా ముఖ్య నాయకులు మరియు నియోజకవర్గ ఇన్చార్జి వెంకటయ్య అంకే కుల్లాయప్ప హరి ప్రసాద్ నాగమ్మ రత్నమ్మ నాగిరెడ్డిపల్లి నాగేంద్రతదితర జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు పాల్గొనడం జరిగింది

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

- కార్తీక మాసం సందర్భంగా ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే
- స్వామి వారి దర్శన నిమిత్తం భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు
- ఆలయ అధికారులు, పోలీసులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- భక్తుల తాకిడి దృష్ట్యా మౌలిక ఏర్పాట్లు భద్రతా చర్యలు చేపట్టాలి



ఆత్మకూరు, నవంబర్ 2 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపునూరు గ్రామంలో భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలిసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆదివారం రోజున రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కార్తీక మాస సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ మంజునాథ స్వామి, పార్వతి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు స్వామివారి ఆశీర్వచనాలు అందజేసి అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి ఎమ్మెల్యే వెంటే ఉన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో పంపనూరు సుబ్రమణ్యస్వామి క్షేత్రానికి భక్తులు తాకిడి ఎక్కువగా ఉన్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక ఏర్పాట్లు (విద్యుత్ త్రాగునీరు, భద్రతా) లాంటి ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించాలని ఎమ్మెల్యే ఆలయ అధికారులు సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్తీక మాసం కావడంతో భక్తులు ఎక్కువగా రావటాన్ని ఆమె గమనించారు. అనంతరం ఆలయం సౌకర్యాలపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. అత్యంత పవిత్రమైన కార్తీక మాసంలో భక్తులు ఎక్కువగా వస్తుంటారని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. పోలీసులు ప్రత్యేక రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని ఆమె ఆదేశించారు

## ఏడవరోజు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం మరియు ముగింపు సభ



రాయదుర్గం, నవంబర్ 2 (అనంత ప్రభ)

రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు చే జాతీయ సేవా పథకం సేవకులు 74 ఉడేగోళం నందు ఏడవ రోజు జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరం మరియు ముగింపు సభ లో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మరియు మద్దానేశ్వర స్వామి రోడ్డు ఇరువైపులా చెట్లు నాటడం జరిగింది, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి విజయలక్ష్మి గారు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు ఏడు రోజులు ఈ గ్రామంలో పలు వార్డులలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేసినారు మీకు భవిష్యత్తులో కష్టం విలువ తెలుస్తుంది కావున ప్రస్తుతం బాగా చదువుకొని మీ తల్లిదండ్రులను ప్రజలను పెద్దవారిని గౌరవించడానికి మీ చదువు ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు దోహదపడతాయని

కొనియాడారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దామేశ్వర స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షులు జి బసవరాజు గారు మాట్లాడుతూ విద్యార్థులు భావి భారత పౌరులు గా మెలగాలి కాబట్టి ఇలాంటి సేవాభావాలు అలవర్చుకుంటే మెదడుకు మంచి పదును ఉంటుంది మరి జ్ఞాపకశక్తి పెరుగుతుంది చదువుకోవడానికి మంచి అవకాశం ఉంటుంది అని తెలియజేస్తూ మన గ్రామంలో మీరు వచ్చి చేయడం చాలా ఆనందదాయకం అదేవిధంగా గ్రామ ప్రజలు కూడా మీరు చేసినటువంటి కార్యక్రమాన్ని ఒప్పుకొని అభినందించడం జరిగింది. గతంలో కూడా శారీరక శ్రమకు సంబంధించిన కార్యక్రమాలు మాతో కూడా జరిపేవారు, మళ్లీ పునః ప్రారంభించారని చాలా సంతోషపడుతున్నాను. ఈ కార్యక్రమంలో సర్పంచ్

దుర్గమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చేత పెన్ను పేపర్ పట్టేటువంటి పరిస్థితి నుంచి పరక, పారా పట్టి గత వారం నుంచి మా గ్రామంలో చాలా చక్కగా పిచ్చి మొక్కలను ముండ్ల కంపలపొదలను రోడ్లు ఇరువైపులా మరియు వివిధ వార్డులలో మీరు చేయడం చాలా ఆనందదాయకం కావున మీరు చక్కగా చదివి భావి భారత పౌరులుగా ఎదగాలని సమాజానికి మీరు సహాయ సహకారాలు అందించాలని నేను కోరుతున్నాను. మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి. హేమలత గారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా ఇంటర్మీడియట్ స్థాయి నుంచే సేవాభావం అలవర్చుకోవాలని ప్రభుత్వం వారు ప్రవేశపెట్టడం ఆనందదాయకం ఇందులో మీరు పాలు పంచుకోవడం మరి ఆనందదాయకం, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ధ్రువీకర పత్రాన్ని అందిస్తారు ప్రభుత్వ వారు ఇది మీ పై చదువులకు తోడ్పడుతుందని నేను భావిస్తున్నాను. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు జి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఒక స్లోగాన్ ఉంది మన కోసం కాదు మీకోసం అనే నా నుండి తో మీరు ఏడు రోజులు దిగ్విజయంగా ఈ కార్యక్రమాన్ని చేశారు స్థిరస్థాయిగా నిలబడేటటువంటి కార్యక్రమాలు కూడా మీరు చేయడం అభినందించవలసిన అవసరం ఉంది, మిమ్మలను అభినందిస్తూ మంచి గా చదువుకొని మీ శక్తి సామర్థ్యాలు బట్టి ఉద్యోగం సంపాదించాలని ఆ మద్దానేశ్వర స్వామి ఆశీర్వాదం మీపై ఉండాలని కోరుకుంటున్నాను,ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు జెకె జయన్న మద్దానేశ్వర స్వామి కళ్యాణమండపం అధ్యక్షులు చంద్రశేఖర్ అప్పాజీ, ధరణేష్, గోవిందప్ప, ఉలిగప్ప, నాలుగో వార్డ్ మెంబర్ నగేష్ ఇతర గ్రామ ప్రజలు,కళాశాల అధ్యాపకులు కె వీరేష్, డి శ్రీనివాసులు, డాక్టర్ ఏ ఎర్రన్న సుబ్రహ్మణ్యం స్వామి జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ జి ఓబులేష్ గారు పాల్గొనడం జరిగింది.

## 'గాంధీ హత్య', 'ఆర్ ఎస్ ఎస్ బ్యాన్' పాఠాలు తొలగింపు పై. భగ్గుమన్న.. ఎపి యన్ ఎస్ యు ఐ




అనంతపురం, నవంబర్ 2 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు గాంధీజీ మరణం దాని ప్రభావం, ఆర్ ఎస్ ఎస్ వంటి సంస్థలను నిషేధించడం వంటి పాఠ్యాంశాలను 12వ తరగతి పొలిటికల్ సైన్స్ పుస్తకాల నుంచి న్సరట్ తొలగించటాన్ని నిరసిస్తూ యన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఓబీలేసు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో యన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల పాల్గొని స్థానిక గాంధీ విగ్రాహనికి పూలమాల వేసి నివాళులర్పించి, న్సరట్ అసంబద్ధ నిర్ణయాలని ఉపసంహరించుకోవాలని నిరసన తెలియజేశారు.

ఈ సందర్భంగా యన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల మాట్లాడుతూ కొత్త విద్యాసంవత్సరం నుంచి గాంధీజీ మరణం దాని ప్రభావం, ఆర్ ఎస్ ఎస్ వంటి సంస్థలను నిషేధించడం వంటి పాఠ్యాంశాలను 12వ తరగతి పొలిటికల్ సైన్స్ పుస్తకాల నుంచి న్సరట్ తొలగిస్తూ ఈ అంశాలు పాఠ్యపుస్తకాల్లో ఉండబోవని న్సరట్ పేర్కొన్న విధానాన్ని తీవ్రంగా వ్యతిరేఖించారు. విద్యార్థులపై భారం తగ్గించేందుకే హేతుబద్ధీకరణ చేపట్టినట్లు ప్రకటించట్టం చరిత్రని వక్రీకరించటమే అని ఆపేక్షించారు.

గాంధీజీ మరణం, ఆనాటి మతపరిస్థితులు, హిందూ-ముస్లిం సమైఖ్యతకు గాంధీజీ చేసిన కృషి హిందూ అతివాదులను ఎలా రెచ్చగొట్టింది, ఆర్ ఎస్ ఎస్ వంటి సంస్థలను దేశంలో నిషేధించిన ఘటనల గురించి వివరించే అనేక పాఠాలను 12వ తరగతి పొలిటికల్ సైన్స్ పుస్తకాల నుంచి న్సరట్ తొలగించటం చూస్తుంటే ఈ దేశ. బావిభారతా పౌరులకు చరిత్రని దూరం చేయటమే అని దుయ్యబట్టారు. న్సరట్ నిస్సిగ్గుగా ఈ అంశాలు ఇప్పటి పరిస్థితులకు సంబంధం లేనివిగా చెప్పిటం చూస్తుంటే బీజేపీ చరిత్ర గురించి ఎంత బయపడుతోందో అర్థం అవుతుందని అన్నారు.

తొలగించిన అయిన గుజరాత్ అల్లర్లు, మొఘల్ కోర్టులు, అత్యయిక పరిస్థితి, ప్రచ్ఛన్న యుద్ధం, నక్సలైట్ ఉద్యమం వంటి పాఠ్యాంశాలుని బేషరతుగా పునరిద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల, యన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యాక్షులు ఓబీలేసు, జిల్లా నాయకులు సి వి వినోద్ కుమార్ , చైతన్య, బాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం వచ్చినప్పుడు నుండి ఆగిన కాంప్లెక్స్




ఆదోని, నవంబర్ 2 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో గత రెండు సంవత్సరాల నుండి వైయస్సార్ ప్రభుత్వంలో మునిసిపల్ కమిషనర్ ఎదుట కాంప్లెక్స్ కట్టిస్తామని వేలం వేయడం జరిగింది. డబ్బులు కట్టిన బాధితులు వడ్డీలకు తెచ్చి లక్షల లక్షలు కట్టారు కానీ ఇంతవరకు కూటమో ప్రభుత్వం వచ్చినప్పటి నుండి టెండర్లు వే-యలేదు ఓన్లీ ఇనపక కడ్డీలు తుప్పు పట్టి పోతున్నాయి ఇంతవరకు ముందుకొచ్చింది లేదు రెండంతస్తుల మూడంతస్తులు కట్టిస్తాం అన్న వైయ-స్సార్ ప్రభుత్వంలో టెండర్లు వేసి పునాది వేయడం జరిగింది కానీ %హూ=% ప్రభుత్వం వెళ్ళిన తర్వాత కూటమి ప్రభుత్వ వచ్చిన తర్వాత ఇంతవరకు ఇప్పటివరకు డబ్బులు కట్టిన బాధితులు చాలా బాధపడుతున్నారని అలాగే ఎంతోమంది పట్టణ ప్రజలు డబ్బులు కట్టి ఉన్నారని ఎంతోమంది బతుకుతున్నారు అని చెప్పి ఇంతవరకు టెండర్ వేయాలేదు టెండర్లు ఎవరికి అప్పజెప్పలేదు ఇనుప కడ్డీల తుప్పు పట్టి పోతున్నాయి రెండు సంవత్సరాల నుండి ఇది ఇలాగే ఉంది వైయస్సార్ ప్రభుత్వంలో టెండర్లు వేసి పునాది వేయడం స్టార్ట్ చేసినప్పుడు ఎలక్షన్ రావడంతో ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది కానీ ఇది తుప్పు పట్టి ఇనుపులు మాత్రమే ఈ ప్రభుత్వంలో కనిపిస్తున్నాయి ఇది ఏమి పరిస్థితి జనాలు డబ్బులు కట్టి మర్చిపోవడం లేదా అలాగే ఉండడం మున్సిపల్ అధికారులకు ఇది పట్టదా ప్రభుత్వానికి ఇది పట్టదా అని ప్రశ్నించారు వైఎస్ఆర్సిపి పట్టణ ప్రచార కార్యదర్శి పరిగణ నారాయణ తెలిపారు

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని



అనంతపురం, నవంబర్ 2 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ దొడగట్ట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు నల్లబోతుల రామదాసు ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీనివాస కళ్యాణమంటపంలో జరిగిన వారి కుమారుడు దిలీప్ కుమార్ వెడ్స్ శిరీషల వివాహ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, స్థానిక టీడీపీ నాయకులు...

## పారదర్శకంగా పింఛన్ల పంపిణీ



రాప్తాడు, నవంబర్ 2 (అనంత ప్రభ)
అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా సామాజిక పింఛన్లు పంపిణీ చేయాలని కలెక్టర్ ఓ .ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం రూరల్ మండలం కురుగుంట వైఎస్సార్ కాలనీలో పలువురికి ఎన్టీఆర్ భరోసా పథకం పింఛన్లు పంపిణీ చేశారు. జిల్లాలో 2,97,363 మంది లబ్ధిదారులకు సుమారు రూ.124.84 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. పలువురు కాలనీవాసులు కలెక్టర్‌ను కలిసి డ్రైనేజీ పనులు చేపట్టేలా చూడాలని, రోడ్ల వెడల్పు చేయించాలని, కాలనీలో నూతన రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరగా.. పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ శైలజ, ఎంపీడీఓ దివాకర్, రూరల్ తహసీల్దార్ మోహన్ కుమార్, పంచాయతీ సెక్రటరీ సర్దార్‌వలి పాల్గొన్నారు.

## 1.50 లక్షల మెట్రిక్ టన్నుల అరటి ఎగుమతులు



అనంతపురం, నవంబర్ 2 (అనంత ప్రభ)
రైతులకు మేలు జరిగేలా ఈ ఏడాది జిల్లా నుంచి 1.50 లక్షల మెట్రిక్ టన్నుల అరటి విదేశాలకు ఎగుమతి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఉద్యానశాఖ కమిషనరేట్ జేడీ దేవమునిరెడ్డి ఆదేశించారు. శనివారం స్థానిక ఉద్యానశాఖ కార్యాలయంలో డీడీహెచ్ డి.ఉమాదేవి, ఏడీహెచ్ దేవానంద్‌తో కలిసి హెచ్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 13 వేల హెక్టార్ల విస్తీర్ణంలో అరటి సాగులో ఉన్నందున.. అందులో 1,500 హెక్టార్ల తోటల నుంచి 1.50 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యమైన అరటి గల్ఫ్ దేశాలకు ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కార్పొరేట్ కంపెనీలు, రైతు ఉత్పత్తి సంఘాల సహకారంతో ఎంపిక చేసిన ప్రాంతాల్లో రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు, సాంకేతిక పద్ధతులు పాటించి నాణ్యమైన అరటి పండించేలా ప్రోత్సహించాలన్నారు. ఫ్రూట్ కేర్ యాక్టివిటీ అమలు చేసే ఎఫ్‌పీఓలకు హెక్టారుకు రూ.25 వేలు రాయితీ వర్తింపజేసా-మని తెలిపారు. తాడిపత్రి నుంచి ఏసీ కంటైనర్ వ్యాగన్ల ద్వారా నేరుగా విదేశాలకు అరటి ఎగుమతులు జరిగేలా చూడాలన్నారు. తద్వారా రైతులకు మంచి గిట్టుబాటు ధరలు లభిస్తాయన్నారు. భవిష్యత్తులో ఎగుమతులు మరింత పెరిగేలా కక్కలపల్లి టమాటా మండీ మాదిరిగా అనంతపురం పరిసర ప్రాంతాల్లో అరటి కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తే మార్కెటింగ్ సదు-పాయం పెరిగి రైతులకు లాభదాయకంగా మారుతుందని తెలిపారు. డిసెంబర్ నుంచి అరటి ఎగుమతులు మొదలు పెట్టడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఆదేశించారు. అనంతరం నార్పల మండలంలో క్షేత్రస్థాయి ప్రదర్శన కింద అరటి తోటలను పరిశీలించారు.

## రైళ్లలో చోరీలపై ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలి



గుంతకల్లు, నవంబర్ 2 (అనంత ప్రభ)
రైలులో ప్రయాణిస్తున్నపుడు తమ విలువైన వస్తువులు చోరీకి గురైనా, పోగుట్టుకున్నా ఇకపై ఆన్‌లైన్ ద్వారానే ఫిర్యాదు చేయాలని గుంతకల్లు జీఆర్‌పీ డీఎస్పీ శ్రీనివాసాచారి స్పష్టం చేశారు. శనివారం డీఆర్‌ఎం కార్యాలయంలోని మీటింగ్ చాంబర్‌లో ఎన్ఐసీ జిల్లా కోఆర్డినేటర్ అభిలాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ%-%ఆఫీస్ (పేపర్ లేస్)పై అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలన్నారు. అందులో భాగంగానే పేపర్ లేస్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రతి ఫిర్యాదునూ ఆన్‌లైన్ ద్వారానే నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో జీఆర్‌పీ సీఐలు అజేయ్‌కుమార్, హరున్‌బాషా, సిబ్బంది శర్మాస్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్ట్ పై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి



కూడేరు, నవంబర్ 2 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద కోటి సంతకాల కార్యక్రమానికి హాజరైన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ ను మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించడానికి జోగి రమేష్ అన్యాయంగా అరెస్టు చేశారని ఆరోపించారు. నకిలీ మద్యం కేసులో టీడీపీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు భయమెందుకు చంద్రబాబు అని విశ్వేశ్వరరెడ్డి ప్రశ్నించారు. ఉరవకొండ వై-స్సార్సీపీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు. వైస్సార్సీపీ నేతలను అరెస్ట్ చేసి చంద్రబాబు, లోకేష్ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. దొంగే దొంగ అన్నట్లుగా నకిలీ మద్యం తయారు చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన టీడీపీ వైస్సార్సీపీ పై బురద జల్లుతోందని చెప్పారు. చంద్రబాబు చేస్తున్న ప్రతి పనికి రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు

## టిడిపి సభ్యులు రెండు కుటుంబాలకు రూ.10లక్షల ప్రమాద బీమా



రాయదుర్గం, నవంబర్ 2 (అనంత ప్రభ)
పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు తెలుగుదేశం పార్టీ సభ్యుల కుటుంబాలకు ప్రమాద బీమా కింద మంజూరైన రూ.ఐదు లక్షలు నేరుగా ఆ కుటుంబ సభ్యుల అకౌంట్లో పార్టీ జమ చేయించిందన్నారు. రాయదుర్గంలోని తన స్వగృహంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు బీమా మంజూరు ఉత్తరాలను అందజేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి వంద రూపాయల ప్రమాద బీమా ప్రీమియంను పార్టీనే చెల్లించడం జరుగుతోందన్నారు. డి హీరేహాల్ మండలం కుడ్లూరు గ్రామానికి చెందిన లక్ష్మన్న ఓ ప్రమాదంలో మరణించారన్నారు. దాంతో ఆయన కుటుంబం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. అదే మండలానికి చెందిన నవీన్ కుమార్ అనే మరో సభ్యుడి మరణంతో ఆ కుటుంబం కూడా ఆర్థిక సమస్యలతో సతమతమవుతోందన్నారు. లక్ష్మన్న భార్య లక్ష్మీనారాయణమ్మకు, రూ. 5 లక్షలు, నవీన్ కుమార్ తరపున లావణ్య కు రూ.5లక్షలు ప్రమాద బీమా మంజూరు అయిందన్నారు. ఇరువురి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కష్టకాలంలో ఆత్మస్థైర్యంతో ఆ కుటుంబాలు నిలబడటానికి ఈ మొత్తం ఉపయోగపడుతుందని అభి-ప్రాయపడ్డారు. పార్టీ కోసం కష్టపడ్డ కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు

## భారత మహిళా క్రికెట్ చరిత్రలో ఇదో రికార్డు ..



రాయదుర్గం, నవంబర్ 2 (అనంత ప్రభ)
ప్రపంచ మహిళ క్రికెట్ చరిత్రలో భారత మహిళలు చక్కటి ప్రతిభతో రికార్డు సృష్టిస్తున్నారని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. ప్రపంచ మహిళా క్రికెట్ ఫైనల్ పోటీలను రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో బిగ్ స్క్రీన్ పై ఆదివారం ఆయన వీక్షించారు. మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు క్రికెట్ అభిమానులు, ముఖ్యంగా మహిళలు వీక్షించడానికి వీలుగా ఆడిటోరియంలో బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేయించారు. రాయదుర్గం పట్టణ ప్రజలతో కలిసి క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించిన ఆయన మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తూ వస్తుందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు స్పాన్సర్లు ముందుకు రావడంతో మహిళలు క్రికెట్ పట్ల ఆకర్షితులవుతున్నారన్నారు. జాతీయస్థాయిలో అనేక మంది భారత మహిళలు తమ ప్రతిభను ప్రదర్శిస్తుండటం హర్షించదగ్గ పరిణామం అన్నారు. అత్యంత ప్రేక్షకాదరణ కలిగిన టికెట్ పోటీల్లో మహిళలు కూడా పురుష జట్లతో సమానంగా పోటీపడుతుండటం ఆనందాన్నిస్తోందన్నారు. ప్రపంచ కప్ తరపున ఆడుతున్న మహిళ క్రికెటర్లను ప్రేరణగా తీసుకొని క్రీడల పట్ల స్థానిక మహిళలు ఉత్సాహం చూపాలన్నారు. అంది వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోకుండా ముందుకు సాగడం పై దృష్టి సారించాలని సూచించారు

## విద్యార్థుల్లో లోపిస్తున్న క్రమశిక్షణ






యాడికి, నవంబర్ 2 (అనంత ప్రభ)
కొంతమంది విద్యార్థులు, యువత పెడదారి పడుతున్నారు. క్రమశిక్షణతో సాగాల్సిన చదువులు పక్కదారి పట్టి చెడు వ్యసనాలకు లోనై వక్రమార్గాలలో నడుస్తున్నారు. పూర్వం గురువుల పాదాల దగ్గర కూర్చుని జ్ఞానం పొందిన విద్యార్థులు, నేడు తరగతి గదిలో మొబైల్ గేమ్స్ లో మునిగిపోయే పరిస్థితికి చేరారు. నేడు కొంతమంది తల్లిదండ్రులు పిల్లలపై అమితమైన ప్రేమతో క్రమశిక్షణ మర్చిపోతున్నారు. నా పిల్లాడు తప్పు చేయడు అనే అహంకారం వారిని అంధుల్ని చేస్తోంది. ముఖ్యంగా కొన్ని కుటుంబాల్లో భార్యాభర్తల మధ్య గొడవలు మరియు తల్లిదండ్రులు ఉద్యోగ ఒత్తిళ్లు కారణంగా పిల్లలపై పర్యవేక్షణ తగ్గిపోవడం జరుగుతున్నది. టెక్నాలజీ ఆశీర్వాదమే అయినా దాని దుర్వినియోగం విద్యార్థుల జీవితాలను మాయ చేస్తున్నది. స్మార్ట్ ఫోన్లు చేతిలోకి రావడంతో పిల్లలు వాస్తవిక ప్రపంచంలో నుంచి వేరు పడుతున్నారు. సామాజిక బాధ్యతలు, కుటుంబ బంధాలు అన్నవి బోరింగ్ గా అనిపిస్తున్నాయి. ఒకప్పుడు విద్యార్థులు, యువత గ్రౌండ్ కు వెళ్లి శారీరక వ్యాయామాలు క్రీడలు ఆడుతుంటే, ప్రస-్తుతము తమ మొబైల్ లోనే ఆన్లైన్ గేమ్లు తదితర వాటిపై శ్రద్ధ చూపుతూ ఆరోగ్యాన్ని, సమయాన్ని పాడు చేసుకుంటున్నారు. వీటన్నిటికీ తల్లిదండ్రులు పిల్లల పట్ల అతిగారాభం చేయకుండా క్రమశిక్షణ,గౌరవం, బాధ్యతను చిన్ననాటి నుంచే బలపరచాలి. తమ పిల్లలను చిన్నప్పటినుండే కష్టం విలువ, సమయం విలువ తెలిసేలా పెంచాలి. పా-ఠశాలల్లో విలువలకు సంబంధించిన అంశాలను తప్పనిసరి చేయాలి. విద్యార్థి క్రమశిక్షణ లోపం ఒక రోజు వ్యవహారం కాదు. ఇది కుటుంబం పాఠశాల సమాజం కలిసి సృష్టించిన పరిస్థితి. తల్లిదండ్రులు బాధ్యత తీసుకుంటేనే విద్యార్థులు తిరిగి గాడిలో పడతారు. విలువలు తిరిగి వెలుగొందితేనే మంచి సమాజాన్ని ఏర్పాటు చేయగలుగుతాం

## ఎస్ఆర్ఐటీ అధ్యాపకులకు జాతీయ పురస్కారాలు



బుక్కరాయసముద్రం, నవంబర్ 2 (అనంత ప్రభ)
ఎస్ఆర్ఐటీ (అటానమస్) ఇంజినీరింగ్ కళాశాలలో పని చేస్తున్న ఇద్దరు అధ్యాపకులకు జాతీయస్థాయి పురస్కారాలు లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బాలక్రిష్ణ తెలిపారు. కళాశాలలో అధ్యాపకులు డాక్టర్ రంజిత్‌రెడ్డి, చిన్న పుల్లయ్య పరిశోధన, విద్యా రంగాలలో అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఎక్సలెన్స్ అవార్డులు%-%2025 (5వ ఎడిషన్) పుర-స్కారాలు ప్రదానం చేశారన్నారు. బ్రైనోవిషన్ సొల్యూషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు ఈ ప్రతిష్టాత్మక అవార్డులను అందజేశారన్నారు. దేవ్యాప్తంగా మూడు వేల నామినేషన్లలో 1000 విశ్వ విద్యాలయాలు పాల్గొనగా.. 400 అవార్డులు ఉన్న ఈ పోటీల్లో ఎస్ఆర్ఐటీ గౌరవం దక్కించుకుందన్నారు. డాక్టర్ రంజిత్‌రెడ్డికి సాధ్య ఆచార్య పురస్కారం, చిన్న పుల్లయ్యకు జేష్ట ఆచార్య పురస్కారం అందజేశా-రన్నారు. ఈ సందర్భంగా వీరిని కళాశాల యాజమాన్యం అభినందించింది.

## మెడికల్ కాలేజ్ కి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించిన వైఎస్సార్సీపీ శ్రేణులు




కూడేరు, నవంబర్ 2 (అనంత ప్రభ)
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూడేరు మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నందు ఆదివారం రోజున మండల వైసీపీ నాయకులు మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, మండల యువజన విభాగమ అధ్యక్షులు ఇప్పేరు కేశన్న ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ దేవాంజనేయులు, వైస్ ఎంపీపీ-2 సుబ్బమ్మ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ తోపుదుర్తి వెంకటలక్ష్మి భర్త తోపుదుర్తి రామాంజనేయులు, సంగమేశ్వర దేవస్థానం మాజీ ధర్మకర్త రామదుర్గం క్రిష్టప్ప, వీరి అధ్యక్షతన మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలను సేకరించారు.

## మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్ట్ ను ఖండించిన వైసిపి మండల యువజన విభాగం అధ్యక్షులు కేశన్న



కూడేరు, నవంబర్ 2 (అనంత ప్రభ)
కూడేరు మండల వైఎస్ఆర్పిపి య-ువజన విభాగం అధ్యక్షులు కేశన్న ఆదివారం రోజున విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని వైస్సార్సీపీ నేతలను అరెస్ట్ చేసి కూటమి ప్రభుత్వం పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని మీకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది అక్రమ అరెస్టులు చేయడానికేనా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలా అక్రమ అరెస్టులు చేస్తూ వెళ్తే మాత్రం భవిష్యత్ లో మూల్యం చెల్లించుకోక తప్పదు ఆయన హెచ్చరించారు.

## అంగరంగ వైభవంగా తెప్పోత్సవ కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, నవంబర్ 2 (అనంత ప్రభ)
శింగనమల గ్రామంలో గత 600 సంవత్సరాలుగా కొనసాగుతున్న సాంప్రదాయ వారసత్వమైన తెప్పోత్సవ పూజ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, సింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా దేవుని ఆశీస్సులతో వర్షాలు బాగా కురిసి ప్రజలు సుఖ శాంతులతో ఉండి రైతులకు పాడిపంటలు సిరులు కురిపించాలని దేవున్ని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు
రంగరాయల చెరువు వద్ద ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సొంత నిధులతో దుర్గ ఘాట్ ను నిర్మించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## 24 గంటలు తీరగాక ముందే స్టార్టర్ దొంగను పట్టుకొన్న పోలీసులు



గుడిబండ, నవంబర్ 2 (అనంత ప్రభ)
గుడిబండ మండలం కెఎన్ పల్లి గ్రామానికి చెందిన సన్నతిమ్మప్ప అనే ఒక పేద రైతుకు చెందిన స్టార్టర్ ను దొంగలించారు. బాధితుడు పిర్యాదీ మేరకు గుడిబండ పోలీస్ అధికారి ఏఎస్ఐ చంద్రశేఖర్ సిబంది రంగంలోకి దిగి 24 గంటల్లో అదే గ్రామానికి చెందిన దొంగను పట్టుకొని స్టార్టర్ ను బాధితునికి అందించారు. అందుకు భాధితుడు కుటుంబం పోలీస్ సింబందికి కృతజ్ఞతలు తెలిపేరు.

## మాతృమరణాలకు బాధ్యులపై చర్యలు తీసుకోండి

అనంతపురం, నవంబర్ 2 (అనంత ప్రభ)
మాతృమరణాలకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మాతాశిశు మరణాలపై సమీక్షించారు. అనంతపురం రూరల్ మండలం కురుగుంట%-%2, రాయదుర్గం%-%1, కొర్రపాడు%-%1, కొర్రపాడు యూపీహెచ్‌సీలో జరిగిన మాతృ మరణాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాతృ మరణం జరిగినప్పుడు బాధిత కుటుంబాన్ని డీఎంహెచ్ఓ, ఆస్పత్రి సూపరింటెండెంట్, డీసీహెచ్ఎస్ ఓదార్చి ఘటనపై చర్చించి నివేదికను తయారు చేసి సభ్యుల ద్వారా సంతకం తీసుకుని తనకు సమర్పించాలని ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలపై సమీక్షించారు. కొర్రపాడు పరిధిలోని చదుల్ల గ్రామానికి చెందిన రాధమ్మ అనే మహిళ మాతృమరణం జరిగిందని, ఇందుకు బాధ్యురాలైన ఆశావర్కర్‌ను సర్వీసు నుంచి తొలగించి ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. యాడికి మండలం వీరన్నపల్లికి చెందిన హరిత అనే మహిళ మాతృ మరణానికి కార-ణమైన ఆర్ఎంపీపై ఎఫ్ఐరా నమోదు చేయాలని, ఆ గ్రామ ఆశా వర్కర్, ఏఎన్ఎంపై కూడా శాఖాపరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కురుగుంట గ్రామంలో మృదుల అనే మహిళ మాతృమరణానికి సంబంధించి వైద్య ఆరోగ్య సిబ్బంది, వైద్యాధికారులను బాధ్యులను చేస్తూ మెమో జారీ చేయాలని ఆదేశించారు. "ప్రజలకు మెరుగైన వైద్యసేవలు సత్వరం అందించే లక్ష్యంగా పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అందుకు మూల్యం చెల్లించుకోవాలి వస్తుందని హెచ్చరించారు.







## అధిక రక్తపోటును అదుపులో ఉంచాలా? పాలలో ఇది కలుపుకొని తాగండి



ప్రపంచంలో అధిక శాతం మంది హైపర్ టెన్షన్ లేదా హైబీపీతో బాధపడుతున్నట్టు అంచనా. చాలామందిలో హై బీపీ తీవ్ర స్థాయికి చేరుకునే వరకు పట్టించుకోరు. ఆ తర్వాత వైద్యుడు వద్దకు పరుగులు తీస్తారు. తలనొప్పి, జ్వరం, ఒళ్ళు నొప్పులు, దగ్గు వంటివి బీపీ పెరిగితే కనిపించే లక్షణాలు. ఒకప్పుడు వయసు పెరిగాక మాత్రమే హైబీపీ వచ్చేది. ఇప్పుడు 18 ఏళ్ల వయసు నుంచి కూడా హైపర్ టెన్షన్ లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి హైబీపీ ఉంటున్నట్టు వైద్యుల అంచనా.

ఇది ఎందుకు వస్తుందో కచ్చితంగా చెప్పలేము. వంశపారంపర్యంగా కూడా హైపర్ టెన్షన్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆధునిక కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం తినడం తగ్గించేసింది యువత. ప్రాసెస్డ్ ఫుడ్, పిజ్జాలు, బర్గర్లు, నిల్వచేసిన మాంసం, కూల్ డ్రింకులు, ఫ్రిజ్ లో ఎక్కువ కాలం నిల్వ చేసిన పదార్థాలు తినడం వల్ల కూడా హైబీపీ వస్తున్నట్లు అంచనా. ఉప్పు అధికంగా వాడడం వల్ల హై బీపీ త్వరగా వచ్చేస్తుంది. టెన్షన్ కూడా హైబీపీ వచ్చే అవకాశాన్ని పెంచుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ లో ఎక్కువగా తిరిగేవారు ఈ టెన్షన్ బారిన పడుతున్నారు.

ఆయుర్వేదం ప్రకారం అధిక రక్తపోటు వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలలో అసమతుల్యత వల్ల వస్తుంది. శరీరంలో టాక్సిన్స్ చేరడం, చెడు జీవనశైలి, వ్యాయామం లేకుండా నిశ్చలంగా ఉండడం, జీవక్రియ సరిగా జరగకపోవడం వంటివి కూడా అధిక రక్తపోటుకు కారణాలు. అయితే ఆయుర్వేదంలో అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచే ఒక అద్భుత ఔషధం ఉంది.

ఇదొక్కటి చాలు

హైబీపీ బారిన పడినవారు దాన్ని అదుపులో ఉంచాలనుకుంటే ఆయుర్వేదం చిట్కాను సూచిస్తోంది. ప్రతిరోజు ఉదయం పాలలో రెండు మూడు గ్రాముల అర్జున బెరడు పొడిని కలుపుకొని తాగాలి. ఇది రక్తపోటును తగ్గించడమే కాదు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే శక్తివంతమైన ఔషధం.

దీన్ని ఎలా చేయాలంటే

ఈ పానీయాన్ని ఇంట్లో సులభంగా చేసుకోవచ్చు. ముందుగానే అర్జున చెట్టు బెరడు పొడిని కొని ఇంట్లో పెట్టుకోవాలి. ఒక కప్పు పాలను మరిగించి గోరువెచ్చగా ఉన్నప్పుడు ఈ పొడిని వేయాలి. ఇలా రోజుకు రెండుసార్లు ఈ పాలను తాగడం వల్ల మార్పు మీకే కనిపిస్తుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. అలాగే తాజా ఆకుకూరలు, కూరగాయలు తింటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దీని వల్ల రక్తపోటు పెరగదు. అర్జున చెట్టు ఎక్కడైనా కనిపిస్తే దాని బెరడు ఒలిచి ఎండబెట్టుకుని పొడి చేసి దాచుకోండి.

## భోజనం తర్వాత ఇలా చేయాలంటున్న ఆయుర్వేదం - శతపల్లి అంటే?

చురుగ్గా ఉండేందుకు కేవలం తినే భోజనం మాత్రమే కాదు, తిన్న తర్వాత చేసే పనుల మీద కూడా శ్రద్ధ పెట్టాలని ఆయుర్వేదం చెబుతోంది. మనదేశానికి చెందిన పురాతనమైన శతపల్లి అనే ఒక కాన్సెప్ట్ ఉంది. దీని ప్రకారం భోంచేశాక షికారుకు వెళ్లమని చెబుతున్నారు. అలాగే భోజనం తర్వాత 100 అడుగులు నడవాలనే సూచన కూడా ఉంది. దీనిని షట్పావళి అంటారు. నితికా కోహ్లీ అనే ఆయుర్వేద డాక్టర్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా దీనిపై పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు.



పూర్వకాలం నుంచి జీర్ణక్రియకు తోడ్పడే మంచి అలవాటుగా షట్పావళి రుజువైంది. భోజనం చేసిన తర్వాత 100 అడుగుల దూరం నడవడం జీర్ణవ్యవస్థకు చక్కని అలవాటుగా పరిణమిస్తుందని నితికా కోహ్లీ అంటున్నారు. వాకింగ్ లేదా జాగింగ్ శరీరాన్ని ఫిట్ గా ఉంచే మంచి వ్యాయామంగా నిపుణులు చెబుతున్నారు. కేవలం ఫిట్ గా ఉండడం బరువు అదుపులో పెట్టుకోవడం మాత్రమే కాదు ఇది జీర్ణవ్యవస్థను కూడా క్రమశిక్షణలో ఉంచుతుంది. భోజనం తర్వాత వంద అడుగులు నడవడం వల్ల కలిగే లాభాల గురించి మరో ఆయుర్వేద నిపుణులు డాక్టర్ శ్రీవాస్తవ వివరించారు

జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది.
భోజనం తర్వాత నడిస్తే ఎక్కువ కాలరీలను బర్న్ చెయ్యడం సాధ్యమవుతుంది.
రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.
ట్రైగ్లిజరాయిడ్ల నియంత్రణకు తోడ్పడుతుంది.
తీసుకున్న ఆహారంలోని పోషకాలు కూడా త్వరగా శరీరానికి అందుతాయి.

డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు భోజనం తర్వాత చిన్నగా నడిస్తే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉన్నట్టు స్పోర్ట్స్ మెడిసిన్ అనే జర్నల్ లో పేర్కొన్నారు. ఆయుర్వేదంలో సూచించిన ఈ పురాతన చిట్కా శట్పావళి చాలా ప్రయోజనకర ప్రక్రియ. భోజనం తర్వాత నిద్రపోయే అలవాటు ఉంటుంది చాలా మందిలో. అది శరీరంలో కఫం, కొవ్వు పెరగడానికి కారణం అవుతుంది. అంతేకాదు జీర్ణక్రియ కూడా నెమ్మదిస్తుంది. భోజనం తర్వాత వెంటనే నీళ్లు తాగడం కూడా జర్ణక్రియ నెమ్మదించడానికి కారణం కావచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అంతేకాదు ఈ అలవాటు బరువు పెరగడానికి కూడా కారణం అవుతుందట. భోజన సమయంలో లేదా భోజనం తర్వాత వెంటనే నీళ్లు తాగకూడదు. రెండు భోజనాల విరామ సమయంలోనే నీళ్లు తాగడం మంచిదనేది నిపుణుల సూచన.

## శెనగపిండి కోవా, చూస్తేనే నోరూరిపోతుంది

శెనగపిండి అనగానే అందరికీ గుర్తొచ్చేవి పకోడీలే, బజ్జీలే. కానీ వీటితో తీయటి కోవాలు కూడా తయారు చేయచ్చు. కోవాల పేరు చెబితేనే నోరూరిపోతుంది చాలా మందికి. పాలను విరగ్గొట్టి చేసే కోవాలే అధికంగా తింటూ ఉంటారు. ఈసారి శెనగపిండితో వండి చూడండి, చాలా టేస్టీగా ఉంటాయి. ఒక్కసారి తింటే మళ్లీ మళ్లీ తినాలపిస్తుంది. నోరూరిపోవడం ఖాయం.



కావాల్సిన పదార్థాలు

శెనగపిండి - ఒక కప్పు
పాల పొడి - పావు కప్పు
నెయ్యి - అర కప్పు
కొబ్బరి తురుము - అర కప్పు
పంచదార పొడి - ముప్పావు కప్పు
పాలు - ఒక కప్పు

తయారీ ఇలా

1. ముందుగా స్టవ్ మీద కళాయి పెట్టి అర స్పూను నెయ్యి వేయాలి. అందులో శెనగపిండి వేసి వేయించాలి.
2. అవి కొంచెం రంగు మారాక మరికొంచెం నెయ్యి వేసి కలపాలి. రెండు మూడు నిమిషాలు వేయించాలి.
3. అందులో పాల పొడి, కొబ్బరి తురుము వేసి వేయించాలి.
4. అన్నింటినీ బాగా కలిసేలా గరిటెతో కలపాలి.
5. రెండు నిమిషాలు తరువాత పాలు వేసి బాగా కలపాలి.
6. రెండు మూడు నిమిషాలు వేయిస్తే కళాయి అడుగు నుంచి మిశ్రమం వదిలి అంతా కలిపి ఓ ముద్దలా మారుతుంది.
7. ఇప్పుడు పంచదార పొడి వేసి కలపాలి.
8. పంచదార కరిగి ఆ మిశ్రమంలో కలుస్తుంది. రెండు మూడు స్పూన్ల నెయ్యి కూడా వేసి కలపాలి.
9. మిశ్రమం దగ్గరగా కోవాలా అయ్యే వరకు ఉంచి మంటను కట్టేయాలి.
10. మిశ్రమం కాస్త చల్లారాక చేతికి నెయ్యి రాసుకుని కోవాలా ఒత్తుకోవాలి.
11. మీకు కావాలనుకుంటే నట్స్ ను కూడా కలుపుకోవచ్చు. కోవాపై ఒక బాదం పప్పునో, జీడిపప్పునో పెట్టుకోవచ్చు.

శెనగపిండి ఉపయోగాలు...

శెనగపిండితో చేసే వంటకాలు అధికంగా పకోడీలు, బజ్జీలు, మోతిచూర్, బేసన్ లడ్డూలే. కానీ కోవా కూడా చేయొచ్చని తెలుసా? ఇది చాలా టేస్టుగా ఉంటుంది. శెనగపిండి మితంగా తింటే చాలా మంచిది కూడా. ఒక శెనగపిండి ద్వారా 356 కేలరీల శక్తి అందుతుంది. ప్రొటీన్లు, కార్బోహేడ్రేట్లు, విటమిన్ బి6, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్ కూడా అందుతుంది. అన్నట్టు ఇది గ్లూటెన్ ఫ్రీ కూడా. కాబట్టి గోధుమల కన్నా మంచిదనే చెప్పుకోవాలి. దీని గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా తక్కువ. కాబట్టి డయాబెటిక్ రోగులకు కూడా మేలే జరుగుతుంది. ఇందులో ఉండే పీచు పదార్థాలు గుండెకు ఎంతో మేలు చేస్తుంది. శెనగపిండితో చేసిన వంటకాలు తినడం వల్ల బరువు కూడా పెరగరు. అలెర్జీలు కూడా రావు. ఏవైనా అలెర్జీలు ఉన్న వారు శెనగపిండి తో చేసే వంటకాలు తినడం వల్ల వారికి ఆ లక్షణాలు తగ్గుతాయి. రక్తహీనత ఉన్న వారికి శెనగపిండి మంచి ఎంపిక. ఇది రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది. రక్తపోటును నివారిస్తుంది. ఇది ఎదిగే పిల్లలకు చాలా అవసరం. దీనిలో గ్రోత్ హార్మోన్లు అధికం.

## టేస్టీ టమాటో పులావ్, పిల్లలకు బెస్ట్ ఫుడ్

టమోటాలతో సింపుల్ గా చేసే వంటకాలలో టమోటా పులావ్ ఒకటి. దీని రుచి అదిరిపోతుంది. పిల్లలకు ఇది బెస్ట్ ఫుడ్ అని చెప్పుకోవచ్చు. లంచ్ బాక్సుకు ఇది మంచి రెసిపీ. పిల్లలు, పెద్దలు ఇద్దరికీ మంచి ఫుడ్ ఇది. వండడం కూడా చాలా సులువు. అరగంటలో ఇది రెడీ అయిపోతుంది. దీన్ని తింటే ఫుల్ మీల్స్ తిన్నట్టే ఉంటుంది. అది కూడా వేడివేడిగా తింటే ఆ రుచే వేరు

కావాల్సిన పదార్థాలు, బాస్మతి బియ్యం - రెండు కప్పులు
టమోటా ముక్కలు - ఒక కప్పు,ఉల్లిపాయ - ఒకటి
నెయ్యి - రెండు స్పూనులు, కారం - ఒక స్పూను
పసుపు - అర స్పూను, ఉప్పు - రుచికి సరిపడా
కొత్తిమీర తరుగు - నాలుగు స్పూన్లు, నూనె - నాలుగు స్పూన్లు
కరివేపాకులు - గుప్పెడు, జీడిపప్పులు - ఎనిమిది
అల్లం తరుగు - ఒక స్పూను, వెల్లుల్లి తరుగు - ఒక స్పూను
పచ్చిమిర్చి - రెండు, గరం మసాలా - ఒక స్పూను

తయారీ ఇలా

1. బియ్యం బాగా కడిగి పొడిగా వచ్చేలా అన్నం వండి పక్కన పెట్టుకోవాలి. కాస్త నూనె వేసి వండితే అన్నం పొడిగా వస్తుంది.

2. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. ఉల్లిపాయ తరుగు, పచ్చిమిర్చి, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు వేసి వేయించాలి.

3. టమాటో ముక్కలు వేసి కలపాలి. మూత పెడితే టమాటోలు బాగా మగ్గుతాయి.

4. పసుపు, ఉప్పు, కారం వేసి బాగా కలపాలి. అన్ని ఉడికాక గరం మసాలా పొడి వేయాలి.

5. అందులో ఒక స్పూను నెయ్యి కూడా వేస్తే మంచి టేస్టు వేస్తుంది.

6. అందులో వేయించిన జీడిపప్పులు, కొత్తిమీర తరుగు కూడా వేసి కలపాలి.

7. ఇప్పుడు ఉప్పు కూడా వేసి బాగా కలపాలి.

8. స్టవ్ కట్టేసి అందులో ఉడికిన అన్నాన్ని వేసి కలపాలి. కలిపేటప్పుడు ముద్దయ్యేలా కాకుండా పొడిపొడిగా కలపాలి.

9. అంతే టమోటా పులావ్ రెడీ అయినట్టే.

టమోటా ప్రయోజనాలు...

1. టమోటాలు చర్మం, జుట్టుకు ఎంతో మంచివి. ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది క్యాన్సర్ రాకుండా అడ్డుకుంటుంది.
2. మధుమేహులు టమోటాలను తినడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. ఇందులో ఉండే క్రోమియం ఉండడం వల్ల చక్కెర స్థాయిలు తగ్గుతాయి.
3. ఇవి మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తుంది.
4. ఇందులో ఉండే లైకోపీన్ ప్రొస్టేట్, పొట్ట, కొలొరెక్టల్ క్యాన్సర్ వంటివి రాకుండా అడ్డుకుంటుంది. క్యాన్సర్ కణాల పెరుగుదలను ఇది అడ్డుకుంటుంది.




AP 4PG 03 11 2025 MONDAY qxp_Layout 1 03-11-2025 05:48 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టో వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com